ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

కాంగ్రెస్ వస్తే మా బతుకులు ఆగమే..

బోధన్ రూరల్, నవంబర్ 20: వ్యవసాయంపై కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కరెంటు ఎప్పుడు వస్తుందో తెల్వక పోతుండె. దీంతో బోరు మోటరు దగ్గర రాత్రింబవళ్లు పడిగాపులు కాశాం. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత కరెంట్ మంచిగిస్తున్నారు. కాంగ్రెసోళ్లు ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటు ఇస్తామని చెబుతున్నారు. 10హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలని అంటున్నారు. మళ్లోసారి కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే మా బతుకులు ఆగం చేసేటట్లు ఉన్నారు. ఇలాంటోళ్లకు అధికారం ఇచ్చే అవకాశమే లేదు.

- గంగాధర్, రైతు, సంగం, బోధన్

10హెచ్‌పీ మోటరంటే ఇబ్బందులే..

బోధన్ రూరల్, నవంబర్ 20: కాంగ్రెస్ నాయకులు 10హెచ్‌పీ మోటర్లు, మూడు గంటల కరెంట్ అంటున్నారు. వీళ్ల మాటలు వింటే రైతులంతా ఇబ్బంది పడే అవకాశం ఉన్నది. సీఎం కేసీఆర్ అధికారంలో వచ్చినప్పటి నుంచి రైతులకు 24గంటల కరెంట్ ఇస్తున్నారు. ఎలాంటి రంది లేకుండా వ్యవసాయం చేసుకుంటున్నాం. ఎప్పుడు వెళ్లినా పొలంలో బోరు మోటరు చాలు చేసుకుంటున్నాం. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవడం మాతోని సాధ్యం కాదు. ఖర్చు కూడా పెరుగుతది. 10హెచ్‌పీ మోటర్లతో కరెంటు సమస్య వస్తుందని చెబుతున్నారు. అటు పోయి.. ఇటుపోయి కాంగ్రెసోళ్లు మా రైతులను ఆగం చేసే కుట్రలు చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మా రైతులకు మళ్లీ కష్టాలు తప్పవు. అందుకే వాళ్లను అధికారంలోకి తెచ్చే ప్రసక్తే లేదు.

- మానిక్ వెంకట్‌రెడ్డి, రైతు, సంగం గ్రామం, బోధన్

రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై అవగాహన లేదు

బోధన్ రూరల్, నవంబర్ 20: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై అవగాహన లేకపోవడంతోనే ఈ రకంగా మాట్లాడుతున్నాడు. కాంగ్రెస్ హయాంలో రాత్రిపూట కరెంట్‌తో చాలా ఇబ్బందిపడ్డాం. పాములు, తేళ్లు కరిచి రైతులు చనిపోయారు. బావికాడికి పోతే కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలిసేది కాదు. పంటలు ఎండిపోయేవి. రేవంత్‌రెడ్డి 3 గంటల కరెంట్ సరిపోతుందని అంటుండు. మూడు గంటల కరెంటుతో ఒక మడి కూడా సరిగా పారదు. రేవంత్‌రెడ్డికి వ్యవసాయం తెల్వదు. కేసీఆర్ ఎవ్వసం చేసినోడు కాబట్టి రైతులకు బాధలు లేకుండా చేశాడు. 10హెచ్‌పీ మోటర్లను పొలంలో బోర్లకు ఉపయోగించాలని చెబుతున్న రేవంత్‌కు ఏమాత్రం తెలివి ఉందో అర్థం అవుతున్నది. ఇన్నేండ్లు ఎవ్వసం చేస్తున్న మాకు తెల్వదా? ఇప్పుడున్న మోటర్లతో మాకేమైనా ఇబ్బంది అవుతుందని ఆయనకు చెప్పినామా? నాణ్యమైన కరెంటు ఇస్తూ 24 గంటలు బోర్లు పారేటట్లు చేసిన సీఎం కేసీఆర్‌నే గెలిపించుకుంటాం.

-అబ్బ రెడ్డి, రైతు, సంగం గ్రామం, బోధన్

రైతులకు 10హెచ్‌పీ మోటరు ఉపయోగపడదు..

నవీపేట,నవంబర్ 20: వ్యవసాయానికి 10 హెచ్‌పీ మోటర్ ఎంత మాత్రం ఉపయోగపడదు. ప్రస్తుతం భూమి లోనుంచి రెండు, రెండున్నర ఇంచుల కన్నా ఎక్కువ నీరు వచ్చే పరిస్థితి లేదు. ఈ నీటిని తోడేందుకు 5హెచ్‌పీ మోటర్ అవసరం. గోదావరి నది, చెరువులు, వాగుల్లో ఉన్న నీటిని తీసేందుకే 10 హెచ్‌పీ మోటర్ అవసరం ఉంటుంది. 10హెచ్‌పీ మోటర్ వినియోగించాలంటే ఖర్చుతో కూడిన పని. ఈ మోటర్ వినియోగంతో కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుంది. రేవంత్‌రెడ్డి తెలిసి మాట్లాడుతుండో.. తెల్వక మాట్లాడుతుండో అర్థం కావడం లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ..రైతులకు కరెంట్ కష్టాలు రెట్టింపు అవుతాయి.

- ఎన్. సాయిలు, మోటర్ మెకానిక్, మోకన్‌పల్లి, నవీపేట

మూడు గంటల కరెంట్‌తో మూడు గుంటలు పండవు..

నవీపేట, నవంబర్ 20: టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నాడు. రేవంత్ రెడ్డి చెప్పినట్టు మూడు గంటల కరెంట్‌తో మూడు గుంటల భూమి కూడా తడువది. ప్రస్తుతం 24గంటల పాటు త్రీఫేస్ కరెంట్ వస్తున్నది. దీంతో పుష్కులంగా పంటలు పండిస్తూ రైతులు సంతోషంగా ఉన్నారు. మూడు గంటల కరెంట్‌తో మళ్లీ పాత రోజులు తెస్తెరా? రేవంత్‌రెడ్డి అధికారంలోకి రావడానికి రైతులను మభ్యపెడుతున్నాడు. రైతులు నమ్మే పరిస్థితుల్లో లేరు. త్వరలో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి, కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. రేవంత్‌రెడ్డి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా మరోసారి రైతుల నుంచి గుణపాఠం తప్పదు.

- గోపి రాజన్న, రైతు, నారాయణపూర్, నవీపేట

10 హెచ్‌పీ.. దండుగే

కుఛ్ ఫాయిదా నహీహోతా...

శక్కర్‌నగర్, నవంబర్ 20: 10హెచ్‌పీ బోర్‌సే కుఛ్ ఫాయిదా నహీహోతా.. (కాంగ్రెస్ రైతులకు చెప్పిన విధంగా 10 హెచ్‌పీ మోటర్లు ఎందుకు పనికిరావు) రైతులకు బోరు నీటితో అవసరాలు తగ్గాయి. బోర్లవినియోగం కూడా తగ్గింది. ప్రజలను మభ్యపెట్టేందుకు 10హెచ్‌పీ బోర్లు వేసుకోవాలని చెప్పడం సరైంది కాదు. గతంలో బోర్లను విరివిగా ఉపయోగించే రైతులు, విద్యుత్ సరఫరా మెరుగుపడడం, చెరువులు, నిజాంసాగర్ కాలువల ద్వారా నీరు సరఫరా కావడంతో బోర్లతో పనితప్పింది. 10హెచ్‌పీ మోటర్లతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి, విద్యుత్ సంస్కరణలు దెబ్బతీసే అవకాశం ఉంటుంది. మా వద్ద గతంలో రైతులు మోటర్ రిపేర్ కోసం గంటల తరబడి, రోజుల తరబడి వేచి చూసే వారు. మాకు కూడా పనిచాలా ఉండేది. తెలంగాణ వచ్చిన తర్వాత విద్యుత్ సరఫరా మెరుగుపడడంతో మోటర్లు రిపేర్‌కు రావడం లేదు. మాకు పనులు తగ్గినా, రైతులు మాత్రం సంతోషంగా ఉన్నారు. ఇప్పుడున్న మోటర్లను 10హెచ్‌పీలుగా మారిస్తే రైతులు అన్ని రకాలుగా నష్టపోవాల్సిన పరిస్థితి. ప్రస్తుతం వినియోగిస్తున్న 5హెచ్‌పీ, 6 హెచ్‌పీ మోటర్లు పంటలకు సాగునీరందించేందుకు సరిపోతాయి. వీటి ఖరీదుతో పోలిస్తే 10 హెచ్‌పీ మోటర్ల ఖరీదు, వాటి మరమ్మతులకు సైతం రెండింతలు పెట్టాల్సిన అవసరం ఉన్నది. రైతులు ఈ విషయంలో సుదీర్ఘంగానే ఆలోచిస్తారు తప్ప.. ఈ మోటర్ల వినియోగానికి ముందుకు రారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా చేస్తున్న ప్రచారాన్ని రైతులు నమ్మరు. రైతులకు నష్టం జరిగే అంశంపై యోచిస్తున్నారు. మా అనుభవం ప్రకారం రైతులకు 10హెచ్‌పీ మోటర్లు ఎందుకూ పనికిరావు. వీటి వినియోగంతో అదనంగా పొందే ప్రయోజనం ఏమీ ఉండదు.

- షేక్ ఇస్మాయిల్, బోర్ మెకానిక్, బోధన్ నియోజకవర్గం.

రైతులను దెబ్బకొట్టడమే కాంగ్రెస్ పని..

శక్కర్‌నగర్, నవంబర్ 20: కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నేతలు మూడు గంటల విద్యుత్ సరఫరా, 10 హెచ్‌పీ మోటర్లతో వ్యవసాయం చేసుకోవచ్చని అర్థరహితంగా మాట్లాడడం సరైంది కాదు. రైతులు ఇటీవల వ్యవసాయంపై మంచి అవగాహన పెంచుకున్నారు. తెలంగాణ సర్కారు అందించిన విద్యుత్, నీటి సౌకర్యంతో పంటలను పుష్కులంగా పండిస్తున్నారు. నేను 30 ఏండ్లుగా వ్యవసాయం చేస్తూ, పలుమార్లు ఆదర్శ మహిళా రైతుగా పురస్కారాలు, అవార్డులు తీసుకున్నాను. నాకున్న అనుభవంలో ఈ వాగ్దానం రైతులను ఇబ్బంది పెట్టడమే. కాంగ్రెస్ నాయకులకు రైతుల సంక్షేమం, సమస్యలపై ఎంత అవగాహన ఉందనేది తెలుస్తోంది. ఇలాంటి పనికిమాలిన వాగ్దానాలు చేసి రైతులను గందరగోళ పరిస్థితిలోకి నెట్టవద్దు. రైతులను దెబ్బకొట్టడమే కాంగ్రెస్ పనిగా పెట్టుకున్నట్లుగా కనిపిస్తున్నది.

- సిరివేణి పుష్పా, ఆదర్శ మహిళా రైతు, వడ్డాపల్లి, ఎడపల్లి మం.

రైతులను గందరగోళంలో పడేస్తుండ్రు..

శక్కర్‌నగర్, నవంబర్ 20: సాధ్యం కాని.. అనాలోచిత హామీలతో కాంగ్రెస్ నేతలు రైతులను అయోమయంలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. 10 హెచ్‌పీ మోటర్లు పొలాల్లో వినియోగించడం సాధ్యం కానేకాదు. ఇక్కడున్న వాతావరణ పరిస్థితులు, రైతులకు ఉన్న సాగుభూములకు ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న 5హెచ్‌పీ బోరు మోటార్లతో నీటి సరఫరా మెరుగ్గానే ఉన్నది. ఇలాంటి పరిస్థితుల్లో మరోమారు 10 హెచ్‌పీ మోటర్లు, 3గంటల విద్యుత్ సరఫరా అంటే మళ్లీ పాతరోజుల్లోకి వెళ్లాల్సి వస్తుందేమో యోచించాలి. ఎక్కడ కూడా ఈ మోటర్ల బిగింపు అనేది సాధ్యం కాదు. రైతులు కూడా ఇందుకు సానుకూలంగా ఉండరు. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలతో ఎలాంటి సమస్యలు లేవు. సాధ్యం కాని, అనాలోచిత హామీలు ఇచ్చి రైతులను గందరగోళానికి గురిచేయవద్దు. **- పాల్లా మదన్ మోహన్ రెడ్డి, రైతు, రాణాకలాన్, ఎడపల్లి**

- కాంగ్రెస్‌కు ఓటేస్తే బాధలు కొని తెచ్చుకున్నట్లే
- రేవంత్ వ్యాఖ్యలపై భగ్గుమంటున్న రైతాంగం
- 10హెచ్‌పీ మోటర్ల భారం ఎవరు మోస్తారని ప్రశ్న
- ధరణి ఎత్తేస్తామంటున్న కాంగ్రెస్‌పై కర్షకుల కన్నెర్ర
- దళారుల రాజ్యం తెచ్చేందుకే కుట్రలు
- పోర్టల్ తీసేస్తే ఆత్మహత్యలే గతి అని ఆవేదన
- హస్తానికి ఓటు.. అభివృద్ధికి చేటు అంటున్న రైతులు

బొక్క బోర్ల వడుడే..

నిజామాబాద్, నవంబర్ 20(నమస్తే తెలంగాణ ప్రతినిధి):

రైతే రాజు అన్న విషయాన్ని గుర్తించిన భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ 2014లో అధికారంలోకి రాగానే మొట్టమొదటగా రైతు, వ్యవసాయాభివృద్ధిపైనే దృష్టి సారించారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలను పునరుద్ధరించారు. తూములు మరమ్మతు చేయించారు. జల సిరులను ఒడిసి పట్టి సాగుపై ఆధారపడే జీవిస్తున్న వర్గాలను కంటికి రెప్పలా కాపాడారు. రైతు బంధు, రైతుబీమా, పంటల రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఉచిత విద్యుత్ వంటివి తీసుకువచ్చి బక్కపల్చని రైతు బలపడేలా మార్చారు. నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా అందిస్తూ రైతులకు రక్షణగా నిలిచారు. రైతుకు ఇష్టమైన సమయంలో పొలానికి నీళ్లు పారించుకునే వెసులుబాటు కల్పించారు. విజయవంతంగా సాగుతున్న ఉచిత కరెంట్‌పై అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ కుట్రలకు పాల్పడుతున్నది. కేసీఆర్ అవలంబిస్తున్న విధానాలపై విషం చిమ్ముతూనే రైతుల జీవితాలతో చెలగాటం ఆడేలా ప్రయత్నిస్తోంది. 3గంటల కరెంట్ సరిపోతుందని, 10 హెచ్‌పీ మోటర్ల తోనే పొలాలకు భూగర్భ జలాలను పారించుకోవచ్చంటూ ఉచిత సలహాలు అందిస్తూ రైతును ఆగమాగం చేస్తున్నది. మరోవైపు రైతుల భూములకు కొండంత ధైర్యంగా ఉన్న ధరణి పోర్టల్‌ను సైతం తీసేస్తామంటూ కర్షకుడి సాగు భూములకు కిరికిరి పంచాయితీలు పెడతామన్నట్లుగానే కాంగ్రెస్ నడుం బిగించింది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ నేతలు చెబుతున్న కల్లబొల్లి మాటలు, అసంబద్ధమైన హామీలపై రైతులంతా ''నమస్తే తెలంగాణ'' మాట్లాడగా వారంతా దుమ్మెత్తి పోస్తున్నారు. 10హెచ్‌పీ మోటర్లతో బొక్కా బోర్ల పడుడే తప్పా ప్రయోజనం ఏమిటని రైతులు అంటున్నారు. ధరణి తీసేస్తే సామాన్యుల భూములకు రక్షణ ఏముంటుందని ఆందోళన చెందుతున్నారు.

రైతే రాజు అన్న విషయాన్ని గుర్తించిన భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ 2014లో అధికారంలోకి రాగానే మొట్టమొదటగా రైతు, వ్యవసాయాభివృద్ధిపైనే దృష్టి సారించారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలను పునరుద్ధరించారు. తూములు మరమ్మతు చేయించారు. జల సిరులను ఒడిసి పట్టి సాగుపై ఆధారపడే జీవిస్తున్న వర్గాలను కంటికి రెప్పలా కాపాడారు. రైతు బంధు, రైతుబీమా, పంటల రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఉచిత విద్యుత్ వంటివి తీసుకువచ్చి బక్కపల్చని రైతు బలపడేలా మార్చారు. నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా అందిస్తూ రైతులకు రక్షణగా నిలిచారు. రైతుకు ఇష్టమైన సమయంలో పొలానికి నీళ్లు పారించుకునే వెసులుబాటు కల్పించారు. విజయవంతంగా సాగుతున్న ఉచిత కరెంట్‌పై అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ కుట్రలకు పాల్పడుతున్నది. కేసీఆర్ అవలంబిస్తున్న విధానాలపై విషం చిమ్ముతూనే రైతుల జీవితాలతో చెలగాటం ఆడేలా ప్రయత్నిస్తోంది. 3గంటల కరెంట్ సరిపోతుందని, 10 హెచ్‌పీ మోటర్ల తోనే పొలాలకు భూగర్భ జలాలను పారించుకోవచ్చంటూ ఉచిత సలహాలు అందిస్తూ రైతును ఆగమాగం చేస్తున్నది. మరోవైపు రైతుల భూములకు కొండంత ధైర్యంగా ఉన్న ధరణి పోర్టల్‌ను సైతం తీసేస్తామంటూ కర్షకుడి సాగు భూములకు కిరికిరి పంచాయితీలు పెడతామన్నట్లుగానే కాంగ్రెస్ నడుం బిగించింది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ నేతలు చెబుతున్న కల్లబొల్లి మాటలు, అసంబద్ధమైన హామీలపై రైతులంతా ''నమస్తే తెలంగాణ'' మాట్లాడగా వారంతా దుమ్మెత్తి పోస్తున్నారు. 10హెచ్‌పీ మోటర్లతో బొక్కా బోర్ల పడుడే తప్పా ప్రయోజనం ఏమిటని రైతులు అంటున్నారు. ధరణి తీసేస్తే సామాన్యుల భూములకు రక్షణ ఏముంటుందని ఆందోళన చెందుతున్నారు.

నెత్తి ఉన్నోడు మాట్లాడతాడా?

మెడకాయ మీద తలకాయ ఉన్నోడెవడూ వ్యవసాయానికి 3గంటల కరెంట్ సరిపోతుందని మాట్లాడరంటూ రైతులు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ లీడర్లకు అసలు వ్యవసాయం గురించే తెల్వదంటున్నారు. 3గంటల కరెంట్ ఇస్తే రోజుకొక్క దొయ్య కూడా తడవదని వివరించి చెబుతున్నారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి రాష్ట్రంలో రైతులను ఆగం చేసిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే రైతుల బాధలు వర్ణనాతీతంగా మారుతాయని అంటున్నారు. రైతు కష్టం తెలిసిన కేసీఆరే సీఎంగా ఉండడంతో దేశంలో మరెక్కడా లేనివిధంగా రైతుకు మేలు చేకూరే పథకాలు అనేకం అమలవుతున్నాయని చెబుతున్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ నేతలంతా గిమ్మిక్కులు చేస్తున్నారని వాటిని రైతులు నమ్మి మోస పోవద్దంటూ సూచనలు చేస్తున్నారు. రైతులను ఆదుకునే తెలివే ఉంటే కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు 24గంటల కరెంట్ ఇస్తలేదో చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఇక 10హెచ్‌పీ పార్కుల పేరుతో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలను రైతులు తప్పుబడుతున్నారు. సంతోషంగా ఉన్న రైతును రోడ్డు పాలు చేసేందుకు కాంగ్రెస్ ఆడుతోన్న నాటకాలంటూ కర్షకలోకం మండిపడుతున్నది. ఎన్నికల హామీల్లో ఎక్కడా 24గంటల కరెంట్‌పై స్పష్టమైన హామీ ఇవ్వనపోవడం, పదేపదే పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో సాగుకు 3గంటల కరెంట్ సరిపోతుందంటూ చెప్పుకోవడం కుట్రలో భాగంగానే జరుగుతున్న తంతుగానే అన్నదాతలు ఆలోచనలో పడ్డారు.



ధరణితో రైతులకు ఎంతో మేలు..

ధరణి పోర్టల్‌తో తహసీల్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ వెంటనే పూర్తవుతుంది. క్రయ, విక్రయదారు వేలిముద్రల ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తయి పట్టా పాస్‌బుక్‌లోకి పేరు నమోదు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణిని తీసేసి భూమాత పోర్టల్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో అయోమయం నెలకొన్నది. కౌలుదారులు, అనుభవదారుల కాలమంటూ మళ్లీ పరిస్థితి మొదటికొస్తుంది. పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకొచ్చే పరిస్థితి ఉన్నది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారు. మళ్లీ భూసమస్యలు తలెత్తుతాయి.

-రేణి ఎల్లయ్య, రైతు, కొత్తపల్లి, కోటగిరి మండలం

అవినీతికి తావు లేనిది ధరణి..

కోటగిరి నవంబర్ 20: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్‌తో అవినీతికి తావు లేకుండా రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. రెవెన్యూ వ్యవస్థలో వీఆర్‌వోలను తొలగించి ధరణి అనే పోర్టల్‌ను సీఎం కేసీఆర్ తీసుకొచ్చారు. సులభమైన ఆన్‌లైన్ పద్ధతిలో స్లాట్ బుక్ చేసుకొని పదే పది నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి రావడానికి అనేక మాయమాటలు చెబుతూ ధరణి పోర్టల్ స్థానంలో భూమాత తీసుకొస్తామని చెప్పడం సిగ్గుచేటు.

- మోరె విశ్వంభర్, రైతు టాక్లీ, పాతంగల్ మండలం

కాంగ్రెసోళ్లు కిరికిరి పెట్టాలని చూస్తుండ్రు

కోటగిరి నవంబర్ 20: గత ప్రభుత్వాల హయాంలో లంచాలు ఇవ్వనిదే.. పట్టా మార్పిడి అయ్యేది కావు. దాని నుంచి రైతులకు విముక్తి కల్పించేందుకు సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చారు. మళ్లీ కాంగ్రెస్ వస్తే ధరణిని తీసేసి పాత పద్ధతి మారిగా పటేల్, పట్వారీల వ్యవస్థను తీసుకొస్తాం అంటున్నది. దీంతో అంతా దాచుకోవడం, దోచుకోవడమే అవుతుంది. రికార్డుల్లో భూ యజమాని పేరు మాత్రమే ఉండాలి. అలాగైతేనే అతనికి స్వేచ్ఛ.. భూమికి భద్రత. భూమి ఒకరిదైతే రికార్డుల్లో మరో కాలం పెట్టుడు ఎందుకు? ఇద్దరి మధ్య కిరికిరి పెట్టుడెందుకు..? ధరణిని తీసివేస్తామని రైతుల దగ్గరికి వచ్చి చెప్పండి అప్పుడు తెలుస్తుంది.

-సంగెం సాయిలు, రైతు, ఎత్తొండ, కోటగిరి మండలం

ధరణి తీసేస్తే మళ్లీ అస్తవ్యస్తం..

ధరణి తీసేయడం అంటే రెవెన్యూ వ్యవస్థను తిరిగి అస్తవ్యస్తం చేయడమే అవుతుంది. సీఎం కేసీఆర్ దయతో రూపాయి ఖర్చు లేకుండా పాస్ పుస్తకాలు వచ్చాయి. లక్షలాది మంది రైతులకు ఎంతో ధైర్యం వచ్చింది. ఆపదకు సొంత భూమిని అమ్ముకోవాలన్నా.. కొనాలన్నా ఇప్పుడు చాలా తేలిక అయ్యింది. ఇంత మంచి సౌలతును కాంగ్రెసోళ్లు తీసేయడం అంటే మళ్లీ లంచాలకు తెరతీయడమే అవుతుంది. అసలు ధరణిని తీసివేయాలని రైతులెవరైనా చెప్పారా? కాంగ్రెస్ నేతలు వారి స్వలాభం కోసం మాట్లాడడం తప్పా మరేం లేదు.

- సుధీర్, రైతు నాగేంద్రపూర్, కోటగిరి మండలం

దళారుల ప్రమేయం పెరుగుతుంది

కాంగ్రెస్ వస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామనడం విడ్డూరంగా ఉన్నది. గతంలో రైతులు పడిన కష్టాలు మళ్లీ వస్తాయి. కాంగ్రెస్ తెచ్చే భూమాత పోర్టల్‌తో తగాదాలు, కొట్టాటలు పెరుగుతాయి. రికార్డుల్లో పేర్లు మార్పులు, చేర్పులతో గొడవలు మొదలవుతాయి. ధరణి పోర్టల్ రద్దుతో దళారుల ప్రమేయం పెరుగుతుంది. రైతులకు భూసమస్యలు ఎక్కువతాయి. సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తెచ్చిన తర్వాత భూసమస్యలు తగ్గిపోయాయి. రైతులకు కార్యాలయాల చుట్టూ తిరిగే బాధలుపోయాయి. ధరణి పోర్టల్‌తోనే రైతుల భూములకు రక్షణ ఉంటుంది.

-మోహన్, రైతు, కొత్తపల్లి, కోటగిరి మండలం

ధరణి ధర్మం గల్లది

పాత కాలమ్స్ పెడితే నష్టం..

సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ పెట్టి రైతులకు ఖర్చు లేకుండా పట్టా దారు పాస్‌పుస్తకాలు ఇచ్చారు. కాంగ్రెస్ మళ్లీ ధరణి తీసివేసి భూమాత పోర్టల్ పెడతామని చెబుతున్నది. ఇందులో కౌలుదారులు, అనుభవదారుల కాలంలో పెడతామని చెప్పడం సరి కాదు. కౌలుదారులను అనుభవదారుల కాలంలో పెడితే రైతు బంధు డబ్బులు మొత్తం కౌలుదారులకు వెళ్తాయి. ప్రస్తుతం భూమి హక్కు రైతులకు ఉన్నప్పటికీ భూమాత పోర్టల్‌తో రైతులకు భద్రత లేకుండా పోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రైతాంగానికి నష్టం జరిగే పరిస్థితి ఏర్పడుతుంది.

- పే. వెంకటేశ్వరరెడ్డి, రైతు హంగర్గా ఫారం, పాతంగల్ మండలం

భూముల విషయంలో ధరణే మంచిది..

రెంజల్, నవంబర్ 20: కాంగ్రెసోళ్లు భూముల విషయంలో మునుపటి లెక్కనే చేస్తామంటున్నరు. గట్లయితే రైతులకు మళ్లీ గోస తప్పదు. రైతులు జర ఆలోచించాలి. భూముల విషయంలో ధరణే మంచిది. గతంలో రైతుల భూముల గుట్టు మొత్తం పట్వారీల దగ్గరే ఉండేది. కోడి అడినితే ఇయ్యకుంటే కూడా భూ రికార్డుల్లో పేరు మార్చేటోళ్లు. డబ్బులిస్తే ఒకరి భూమిని ఇంకొకరికి రాస్తుండే. గిసొంటి లెక్కలన్నీ పట్వారీలు చేసేటోళ్లు. కానీ కేసీఆర్ సార్ సీఎం అయ్యాక ధరణి తీసుకువచ్చిండు. ధరణితో పైసాలు మస్త్ తక్కువైనయ్. జాగ ఇప్పుడు పట్టేదార్లు పోయి బొట నవేలు పెట్టినోడే భూమి ఎవ్వరి పేరుమీదకూ మారదు. మాయమాటలు చెప్పే కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే మళ్లీ భూముల విషయంలో గోస పడకతప్పదు.

– ఎండీ మౌలానా, రైతు, తాడ్‌బిలోలి

మళ్లీ దళారులు పుడతారు..

శక్కర్‌నగర్, నవంబర్ 20: నాకున్న కొంత భూమిని ఇటీవల విక్రయించాను. అయితే, ఇంతకు మునుపు పొలాలు అమ్మాలంటే నెలల తరబడి రిజిస్ట్రేషన్ కార్యాలయం, తహసీల్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేది. పట్టా మార్పిడికి కార్యాలయాల చుట్టూ తిరిగినా పనిఅయ్యేది కాదు. గతంలో అమ్మిన పొలాలకు చెందిన పలువురి యాజమానుల పేర్లు తొందరగా మారకపోతుండె. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నిమిషాల వ్యవధిలో పట్టాతోపాటు ఆన్‌లైన్‌లో యజమానుల పేర్లు మారుతున్నాయి. ఇంత మంచి వ్యవస్థ అయిన 'ధరణి'ని రద్దు చేస్తామనడం శోచనీయం. ప్రశాంతంగా సాగుతున్న ఈ ప్రక్రియను గందరగోళ పరిస్థితిలోకి నెట్టేందుకు చర్యలు చేపట్టడం పద్ధతి కాదు. రైతులు ఇలాంటి విషయాల్లో తీవ్ర ఆందోళనకు గురవుతారు.

- మక్కయ్య, రైతు, బోధన్.

'ధరణి'ని రద్దు చేస్తామనడం మూర్ఖత్వం..



శక్కర్‌నగర్, నవంబర్ 20: ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలు రైతులను ఇబ్బందులకు గురిచేసేలా ఉన్నాయి. రైతులకు ఎంతో సౌలభ్యంగా మారిన 'ధరణి' పోర్టల్‌ను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని చెప్పడం వారి మూర్ఖపు ఆలోచనలకు నిదర్శనం. గతంలో మాదిరి మధ్యవర్తిత్వం, రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ, దస్తావేజులేఖరుల చుట్టూ తిరిగే పనిలేకుండా పోయింది. భూముల క్రయవిక్రయాల్లో అమ్మకందారులు, కొనుగోలుదారులకు పూర్తిస్థాయిలో పట్టాల మార్పిడితోపాటు పూర్తి హక్కులు క్షణాల్లో పొందుతున్నాం. ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్లు, భూములకు చెందిన వివరాలను నిక్షిప్తం చేయడంతో ఏండ్ల కాలంగా ఉన్న పెండింగ్ సమస్యలకు పరిష్కారం కేవలం 'ధరణి'తో లభించింది. ఇలాంటి 'ధరణి'ని రద్దు చేస్తామని చెప్పడం కాంగ్రెస్ నేతల అనాలోచిత చర్యలకు నిదర్శనం.

- పోల మల్కారెడ్డి, రైతు నాయకుడు, ఎడపల్లి.